

"ఏంటండీ రాస్తున్నారు?" స్థూలకాయాన్ని మోసుకుంటూ వచ్చి అడిగింది భాగ్యలక్ష్మి భర్త కనకారావుని.

"అడిగావ్! ఇంక అఘోరించినట్లే" మొఖం చిట్లించి అడిగిన దానికి కసురుకున్నాడు కనకారావు.

అయినా నా కెందుకు లెండి! ఏం రాసుకుంటి–! పెళ్లానికి చెప్పకూడనివి ఉంటాయి.... చెప్పేవి ఉంటాయి. మగ మహారాజులు బయట ఏ రాచకార్యాలు వెలగ బెడుతున్నారో.... ఏం చేస్తున్నారో మా కెందుకు? మూతి తిప్పుకుంటూ దెప్పి పొడిచింది.

"నీ దుంపతెగ! ఇదేవన్న లవ్వు లెటర్ అనుకుంటున్నావా! కనపడ్డంలా?ప్రింటయినఆకుపచ్చ అక్షరాలున్న ఫారము"... చిర్రెత్తు కొచ్చింది కనకారావుకి.

"ఏమోనమ్మ! నల్లని వన్నీ నీళ్లు... తెల్లని వన్నీ పాలు అనుకునే కాలం కాదిది. లవ్వు లెటర్లు కూడా ప్రింట్ చేసి అమ్ముతున్నారని నాకేం తెల్సు."

"ఒసే! ఒసే! నిన్నుకాదే! మీ అయ్యని.... నాకీ గుదిబండని అంటగట్టి నందుకు తిట్టుకోవాలి."

"అయ్యో! అయ్యో! ఆయనిప్పుడేం చేశాడని అంటూ కళ్లనీళ్లు పెట్టుకుంది. సరిపడకపోతే శ్రీరామ అన్నా బూతు మాటి! నేనిప్పుడేమన్నానని..."

దీర్ఘాలుతీస్తున్న భాగ్యలక్ష్మిని ఓదార్చడానికి చాలా సేపు పట్టింది కనకారావుకి. చివరికి చెప్పాడు.

"దీన్ని టెలిఫోన్ దరఖాస్తు ఫారం అంటారు– ఫోన్ కనెక్షన్‌కు అప్లై చేస్తున్నాను."

"ఎట్టా! మీకేమైనా మతి పోయిందా!క్రితం సంవత్సరం వస్తే వద్దని అమ్మేశారుగా" విసుక్కోబోయింది.

"నా కుండీ నీకు పోయింది– అసలు ఉంటేగా– మన కెందుకీ ఫోన్? మన కెవడిస్తాడు?" విసుక్కున్నాడు.

"అయ్యోరామ! మళ్లీ అదే మాట– మరి మనకు ఎందుకు ఫోన్?"

"ఓసి మొద్దూ– మనకి కాదే– యిది– కనెక్షన్ రావడానికి ఒక సంవత్సరం పడుతుంది... అప్పుడు....

"ఎంచక్కా బెడ్ రూములో పెట్టుకుని– అద్దమైన వాళ్ళతో కులకచ్చు" పూర్తి చేసింది భాగ్యలక్ష్మి భర్త ప్రవర్తన మీద నమ్మకం లేక.

"చెప్పు తీసుక్కొడతా! మళ్లీ అదే మాట!"

"నా తలరాత– అలా తగలడింది."

"రాతకేం చాలా బాగుంది. ఇది సక్సెస్ అయితే నీకు ఒక నెక్లస్ చేయిస్తాను."

"ఆఁ! ఎంత మంచివారండి– ఎలా?"

"ఈ ఫోన్ కనెక్షన్ రాగానే– ఎంచగ్గా– కావాల్సిన వాళ్లకు బ్లాకులో అమ్మేద్దాం– ఓ పదివేలకు.

"ఆఁ! పదివేలే!"

"ఆఁ! మరి రాబోయే డిమాండ్ అలా ఉంది."

"ప్చ్! మీకు బుర్ర లేదండీ!"

నిట్టూర్చింది.

"ఏం? నీకేమైనా అనుమానంగా ఉందా?"

"లేకపోతే ఏంటండి? క్రితంసారి ఐదు వేలకు కాంతారావుకు మన ఫోన్ అమ్మేసి ఊరుకున్నారు. అది కూడా ఉంటే ఇరవై వేలు వచ్చేవిగా."

"నీ ఆశమాడ! అప్పుడు అలాగే నడచింది మార్కెట్! అయినా ఆ అయిదు వేలకి నీ కోసమని గాజుల జత చేయించానుగా! బంగారం ధర అంగారంలా మండిపోతూనే ఉంది" ఓదార్చాడు.

"పోస్ట్! కనకారావు గారున్నారా?" వీధిలో పోస్ట్‌మెన్ గావుకేక పెట్టాడు."

"అయ్యా! నిక్షేపంగా ఉన్నాను" ఏం ఉండడం నీ కిష్టం లేదా?" కనకారావు ధుమ ధుమ లాడుతూ బయటకు వచ్చాడు.

"అయ్య బాబోయ్! అంత మాటనకండి... నే వద్దంటే పోతారా? మీ యిల్లు– మీ భార్య మీ ఇష్టం" కంగారు బడిపోతూ చెప్పాడు.

"చాల్చాల్లే! ముందు ఆ కవరియ్యి వయ్యా!" రీ డైరక్టయి వచ్చిన రిజిష్టర్ కవరు తీసుకొని కాగితంలో సంతకం పెట్టాడు.

"ఏమండీ! అబ్బాయి నించి సీ–డీఏమైనా వచ్చిందా?" సంబరపడిపోతూ అడిగింది.

కవరు చింపి చదివి శిలాప్రతిమలా ఎలబడి పోయాడు కనకారావు.

"ఏమిటండీ అలా అయి పోయారు? దగ్గర్లో ఉన్న నీళ్ల చెంబులోని నీళ్లు తీసుకుని ముఖాన నీళ్లు కొట్టింది.

కాసేపటకి తేరుకొని– నీర్సంగా ఏర్చీలో కూర్చొని కళ్లు మూసుకున్నాడు– ిజిష్టర్ లెటర్ జేబులో పెట్టుకొని.

"ఈ కాంతారావంత పుండాకోరు వెధవ ేడు వట్టి వెధవ!"

"మధ్యలో అతనేం చేశాడండి?"

"టెలిఫోన్ బిల్లులు కట్టలేదుట"– కటా రెండా– ఏకంగా పాతిక వేలు గవేశాడు" కోపంగా అన్నాడు.

"వేస్తే వేశాడు లెండి! దేశంలో ఎంత ంది పన్నులు కట్టకుండా ఎగ్గొట్ట తున్నారో! వాళ్లల్లో ఈయన ఒకడు!" చాలా తేలిగ్గాఅంది.

"నీ బొంద! వాడు ఎగ్గొడితే మనం కట్టాల్సి వస్తుందే పాపిష్టిదానా!"

ఆఁ! అవాక్కురాలై పోయింది.

"ఆ ఫోన్ మన పేరుమీద ఉంది యింకా. కేవలం అడ్రస్‌మార్చి కాంతా రావు తీసుకున్నాడు– బిల్లు సక్రమంగా చెల్లిస్తాడు మనకి పూచీ లేదనుకున్నా కానీ యిలాంటి వెధవ పని చేస్తాడనుకో లేదు."

"ఏం రాసుండండి అందులో?"

"బకాయి పడిన పాతిక వేలు నెల లోపున కట్టకపోతే చట్టరీత్యా మాచే తీసుకోబడు చర్యలకు మీరు అర్హులవు తారని– రాసుంది. సర్లే! నేపోయి ముందు కాంతారావుని కల్సి వస్తాను– తలుపేసుకో"

కాంతారావు ఇల్లు తాళం వేసుంది. చుట్టు ప్రక్కల వాళ్ళని వాకబు చేశాడు బిజినెస్ నష్టం వచ్చిందని ఓ అర్ధరాత్రి ఊరు విడిచి వెళ్లి పోయాడుట, పెళ్లాం బిడ్డలని వదిలేసి. వాళ్లు వీళ్లు చేరి వాళ్లను పుట్టింటికి పంపించేశారుట.

కనకరావుకి కాళ్లు చేతులు ఆడలేదు. కాసేపటికి తన లాయరు ఫ్రెండ్ షణ్ముగం గుర్తు కొచ్చాడు. రిక్షా చేసుకుని అతనింటికి బయలు దేరాడు. మిణుకు మిణుకు మంటున్న ఆశతో.

"ఏమోయ్ కనకారావు దారి తప్పి వచ్చినట్టున్నావు" షణ్ముగం ఆకు వక్క నములుతూ ఆహ్వానించాడు.

కోర్టు లేదా!

"బంద్! న్యాయానికి బంద్ యివ్వాళ" నవ్వాడు.

"నువ్వే కాపాడాలి" బిక్క మొహం



మిథున్ నేపథ్యగానం

హిందీ చిత్రరంగంలో స్థిరపడిపోయిన నేపథ్యగాయకులస్థానే యిటీవల నటీన టులే పాటలు పాడటం ప్రారంభిం చారు. అదేకోవలోకి చేరుతున్నాడట మిథున్ చక్రవర్తి. "రోటీకి కీమత్" అనే చిత్రంలో మిథున్ ఒక పాట పాడా డట. మరి ఈ పాట నిర్మాతలకు నచ్చిందో ఏమో మరోపాట పాడించు కోవాలని ఉవ్విళ్లూరు తున్నారట.

తారలు - సెంటిమెంట్లు

ప్రసిద్ధ తెలుగు- తమిళ కథానాయకి జయచిత్ర ఓ తమిళచిత్రం నిర్మిస్తోంది. ఆమె సొంత చిత్ర నిర్మాణ కార్యాలయం- మద్రాసులోని మహాలింగపురంలో వుంది. ప్రొడక్షన్ ఆఫీసు ముందుభాగంలో "సిద్ధి వినాయకుని" చిన్న గుడివుంది. ఎన్నిసార్లు బయటకు వెళ్లినా- బయట్నుంచి లోపలికి వచ్చినా- "వినాయకునికి" సాష్టాంగప్రణామం చేసిగాని మిగతా కార్యక్రమాలకు ఉపక్రమించదామె! అది- ఆమె సెంటిమెంటట!

** ** ** **

డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుకి పూజా- పునస్కారాలంటే- యిష్టం

వుండదు. కాని అతను నటించే చిత్రాలకు "ప్రారంభోత్సవ పూజ"నాడు- నిర్మాత- దర్శకులు పట్టుబడితే మాత్రం కొబ్బరికాయ కొడ్తారు... బూట్లు సాక్సూ విప్పకుండానే!

జైలుకెళ్తే...

ప్రసిద్ధ తమిళ- మళయాల, కన్నడ, తెలుగు కథానాయకి గీత "బాలచంద్రుడు" చిత్రంలో ప్రధాన పాత్ర ధరిస్తోంది. ఆ చిత్ర కథారచయిత, ఆమెకు షూటింగ్‌కు ముందు కథ చెప్పబోతే- కాల్షీట్స్ కొరత కారణంగా మొదట- కథను వినడానికి అంతగా సుముఖత చూపించలేదు. "కథ విన్న తర్వాత నిర్ణయం చెప్పదురుగాని... ముందు కథ వినండి!" అంటూ కథకుడు దాదాపు గంటన్నరసేపు- ఏకబిగిన కథ చెప్పాడు. అంతే- ఆమె ఎగిరిగంతేసి వెంటనే- కాల్షీట్స్ బంచ్‌గా యిచ్చి- "ఈ చిత్రంలో నేను నటిస్తానండి. పైగా యీ చిత్రం జూబ్లీ చిత్రం అవుతుంది!" అందామె ఎంతో హుషారుగా రచయితతో! కారణం అడిగితే- ఆమె చెప్పిన సమాధానం. "చూడండి! నేను నటించిన మళయాలం, కన్నడ, తమిళచిత్రాల్లో ఎక్కువభాగం చిత్రాలు నూర్రోజుల పండగ జరుపుకున్నాయి. ఇదీ అలాగే... సూపర్‌సక్సెస్ అవుతుంది...! ఏలాగంటారా...! పై సక్సెస్ చిత్రాలన్నింటిలోనూ- నేను జైలుకెళ్లే సన్నివేశాలున్నాయి. ఆలాగే- ఇందులో- 'బాలచంద్రుని' అక్కగా జైలుకి వెళ్లే సన్నివేశం హృదయ విదారకంగా వుంది. అందుకే... ఇది తప్పకుండా ఘన విజయం సాధిస్తుందంటున్నాను..." అన్నారావిడ! అంటే- గీతకు- జైలుకెళ్లడం- సెంటిమెంటన్నమాట!

మౌనం

ప్రఖ్యాత కథకుడు, సినీ మాటల రచయిత "మహారథి"- వారానికి ఒక్క రోజు- ప్రతి మంగళవారం- మౌనవ్రతం పాటిస్తారు. విధిగా మాటాడవలసివస్తే మాత్రం అతని కలం కాగితానికి పని కల్పిస్తుందిట!

\- సాధన

బాబోయ్! టెలిఫోన్!

పెట్టుకుని చెప్పాడు.

"ఎప్పుడూ పులిలా ఉండేవాడిని... ఇప్పుడిలా పిల్లిలా... ఆశ్చర్యపోయాడు.

"ఈ నోటీస్ చూడు, కాంతారావు చేసిన యస్.టి.డీ.లు నా కొంప ముంచాయి.

చదివిన షణ్ముగం మొహంలో విపరీతంగా ఆశ్చర్యం కనిపించింది. ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఆ ఫోన్ కాంతారావు అనే వాడికి అమ్మేశాను."

"మరి బిల్లు, నోటీస్ నీపేరుమీద ఉందేమిటి?

'అమ్మడమంటే బ్లాకులో అయిదు వేలు తీసుకుని యిచ్చేశాను" "అదీ డిపార్ట్‌మెంట్‌కు సరెండర్ చెయ్యకుండా.

"ఐ. సీ! అంటే షిఫ్టింగ్ ఛార్జీలు పేచేసి, అడ్రస్ మార్చి"

"ఆఁ అదేదో ఆ కాంతారావే చూసుకున్నాడు. నాకు సంబంధం లేదనుకున్నా. కానీ ఈ రోజిలా దాదాపు ఏడ్పేశాడు.

"మరి కాంతారావుచేత కట్టించక పోయావా"

"కట్టిద్దామనేపోయాను. కానీ అతను లేడు"

"ఎక్కడికి పోయాడు"

"జి. ఓ. కె"

"అంటె?"

"గాడో న్నీ నోస్" దేవుడికే తెలియాలి."

అయితే నీకు తప్పదు- కాసేపటికి అన్నాడు షణ్ముగం పుస్తకాలు తిరగవేసి.

"బాబ్బాబు! నీ ఫీజు నువ్వు అడిగినంత ఇచ్చుకుంటాను. ముందు దీన్ని తప్పించు.

"ట్రై చేద్దాం! ఇటు వంటి కేసుల్లో కాలం వెళ్లబుచ్చడం తప్ప పూర్తిగా నివారించలేం"- లెటజ్ సీ! విచారంగా చెప్పాడు లాయర్.

నల్లబడిన మొహంతో రిక్షాదిగి రాగానే కనకారావు - టెలిఫోన్ కనెక్షన్ అప్లికేషన్ పరపరా చింపేస్తుంటే భాగ్యలక్ష్మి బిత్తరపోయి చూస్తూ నిల్చుంది